కేతేపల్లి మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- కేతేపల్లి మండల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, డిసెంబర్ 22 :గ్రామాల్లో సమస్యలను పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సరైన సమాచారం కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరుతాయని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధిలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు.అనంతరం తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ అధ్యక్షతన సమావేశంలో ఎంపీడీఓ వై.హరికృష్ణ, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్వగృహంలో అయ్యప్ప మహా పడి పూజ

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో శుక్రవారం అయ్యప్పస్వామి పడి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గురుస్వామి జ్యోతిశాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీమాన్ శ్రీ వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేడియం చైర్మన్ రాచకొండ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గం గాధర్‌రావు పాల్గొన్నారు.

అయ్యప్ప మండల పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, డిసెంబర్ 22: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం అయ్యప్ప మండల పూజలో రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అయ్యప్ప మాలధారులు, భక్తులు అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్, పేర్వాల జంగారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ జయప్రకాశ్‌నారాయణ, చింతపల్లి పుల్లయ్య, నల్లగాసు సత్యనారాయణ, సత్యం, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

రాములమ్మకు మాజీ ఎమ్మెల్యే భగత్‌కుమార్ నివాళి

హాలియా, డిసెంబర్ 22: నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి తల్లి రాములమ్మ శుక్రవారం మృతి చెందారు. విష యం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ యాదగిరి ఇంటికి వెళ్లి రాములమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, పట్టణాధ్యక్షుడు సతీష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురభిరాంబాబు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవినాయక్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాలకృష్ణ ఉన్నారు.

'మాజీ ఎమ్మెల్యే కిశోర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు'

శాలిగౌరారం, డిసెంబర్ 22: పదేండ్ల పదవి కాలంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రం గాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే దక్కిందని, అలాంటి నేతను విమర్శించడం మానుకోవాలని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు వెంకన్నగౌడ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో కిశోర్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలను అమలు చేయలేక 10 నెలల్లోనే మధ్యంతర ఎన్నికలు రావచ్చనే తన అభిప్రాయాన్ని మాత్రమే ఆయన ప్రస్తావించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఎంపీపీ లక్ష్మమ్మ, చాడ హతీశ్ రెడ్డి, శ్రీనివాస్, సర్వయ్య, శేఖర్‌బాబు, శంకర్, శ్రీనివాస్, వీర బాబు, నగేశ్ పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి
- క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

హాలియా, డిసెంబర్ 22: ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయం అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక లక్ష్మీనరసింహ స్వామి గార్డెన్స్‌లో క్రిస్మస్ సందర్భంగా జిల్లా మైనార్టీ అధికారి రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డితో కలసి క్రిస్టియన్లకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్టియన్లకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు సుమతి పురుషోత్తం, భగవాన్‌నాయక్, చెన్ను అనురాధాసుందర్‌రెడ్డి, పాండమ్మశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, పక్కన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

1000 గిఫ్ట్ ప్యాక్‌లు అందజేత

దేవరకొండ: క్రిస్మస్ పండుగ సందర్భంగా సుమారు 1000 గిఫ్ట్ ప్యాక్‌లను ఎమ్మెల్యే బాలూనాయక్ క్రిస్టియన్లకు అందజేశారు. శుక్రవారం మిషన్ కాంపౌండ్ చర్చి ఆవరణలో 155 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, జడ్పీటీసీలు, ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్లు పాల్గొన్నారు.

నిరుపేద క్రైస్తవులకు ఆసరా..

మిర్యాలగూడ: రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ సందర్భంగా ఆసరా ఇచ్చేందుకే దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవులకు క్రిస్మస్ సందర్భంగా విందును ఏర్పాటు చేసి దుస్తులు అందజేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీపీలు నందిని, సునీత, తాసీల్దార్ హరిబాబు, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

దేవరకొండ: దుస్తులు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మిర్యాలగూడ: కేక్ కట్ చేస్తున్న ఆర్డీఓ చెన్నయ్య

సెమీ క్రిస్మస్ వేడుకలు

రామగిరి: నల్లగొండలోని మిర్యాలగూడ రోడ్డులోని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను తెలుగు బాప్టిస్ట్ కన్వెన్షన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి మామ సూదిని మనోహర్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో పాస్టర్లు గొల్లపల్లి మెజస్. తెలుగు బాప్టిస్టు కన్వెన్షన్ అధ్యక్షుడు తాళ్లూరి శ్యామ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేఖల భద్రాద్రి, సత్యపాల్ పాల్గొన్నారు.

నల్లగొండ: కేక్ కట్ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మామ మనోహర్‌రెడ్డి

నల్లగొండ అన్నెపర్తిలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సకల శాస్త్రాలకు మూలం గణితం

- ఎంజీయూ వీసీ గోపాల్‌రెడ్డి
- పలు విద్యా సంస్థల్లో ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

రామగిరి, డిసెంబర్ 22: సకల శాస్త్రాలకు గణితం మూలమని మానవుని మనగడ గణితశాస్త్రంతో ముడిపడి ఉందని ఎంజీయూ వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డి అన్నారు. గణిత మేధావి శ్రీనివాసారామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం ఎంజీయూ సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ కళాశాలలోని గణితశాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ గణితం, భౌతిక, వాణిజ్య శాస్త్రల విశిష్ట వివరించి స్ఫూర్తినింపారు. గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి.మద్దిలేటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణబుట్టి, బోర్డు ఆఫ్ సడీస్ చైర్మన్ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ హైమవతి, శ్రీనివాస్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

అలాగే ఎన్‌జీ కళాశాలలో నిర్వహించిన గణిత దినోత్సవంలో ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గణిత దినోత్సవం

చిట్యాలలో: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నేరడ జడ్పీహెచ్ఎస్‌లో గణితానికి సంబంధించిన ముగ్గులు వేశారు. చిట్యాలలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. నేరడలో హెచ్ఎం రామ్మోహన్, గణిత ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు, ఉపాధ్యాయులు శీనయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు. కృష్ణవేణి పాఠశాలలో ఎంజీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుజ్జల ఉపేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ కృష్ణ, ప్రిన్సిపాల్ యాదగిరి పాల్గొన్నారు.

మునుగోడు : మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు గణిత అంశాలపై వ్యాసరచన, డ్రాయింగ్, పజిల్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మిర్యాలగూడ: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్దార్థ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల శివాని హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను తిలకించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, పెద్ద కోటిరెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులు శ్రీపతిరావు, ఎబినైజర్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: యాద్గార్‌పల్లి హైస్కూలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. హెచ్ఎం బాలు నాయక్ ఆధ్వర్యంలో గణిత టీచర్లను సన్మానించారు.

వేములపల్లి: రావుల పెంట జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లక్ష్మణ్‌నాయక్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టీచర్లు కోటయ్య, మాలి జగన్మోహన్, వెంకయ్య పాల్గొన్నారు.

నల్లగొండ ఎంజీయూలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్లు

మిర్యాలగూడ: ప్రదర్శనను పరిశీలిస్తున్న నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ రూరల్: యాద్గార్‌పల్లి హైస్కూల్లో గణిత ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల: నేరడ జడ్పీహెచ్ఎస్‌లో గణిత ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, డిసెంబర్ 22: నల్లగొండ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్టాండ్, డాక్టర్స్‌కాలనీ, అన్సారీకాలనీ, గొల్లగూడ ,పెద్దబండ, ఆర్టీసీకాలనీ, పద్మావతి కాలనీ, క్రాంతినగర్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

మంగళపల్లి నర్సరీ సందర్శన

నకిరేకల్, డిసెంబర్ 22 :మండలంలోని మంగళపల్లి గ్రామ పంచాయతీ నర్సరీని ఎంపీడీఓ రమేశ్ దీన్ దయాళ్ శుక్రవారం సందర్శించారు. నర్సరీలోని ప్రైమరీ బెడ్స్‌ను పరిశీలించారు. అనంతరం నర్సరీ పెంపకంపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏపీఓ రమణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మేకల రాధాకిషన్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వేములపల్లి, డిసెంబర్ 22: అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా శుక్రవారం రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ నర్సింహారావు తెలిపారు. వేములపల్లికి చెందిన చక్రవర్తి, సాయికుమార్ తమ ట్రాక్టర్ల ద్వారా ప్రభుత్వ అనుమతులు లేకుండా రావులపెంట మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నామని చెప్పారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి యజమానులతో పాటు ట్రాక్టర్లపై కేసు నమోదు చేశామన్నారు.

బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్ - వ్యక్తి మృతి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 22: ట్రాక్టర్ బైక్‌ను ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తడకమళ్లలో శుక్రవారం రాత్రి జరిగింది. రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన ప్రకారం.. వేములపల్లి మండలం మొల్కపట్నానికి చెందిన జగన్(35) మిర్యాలగూడ మండలం తడకమళ్ల లోని బోస్ రైస్ మిల్లును లీజుకు తీసుకొని నడుపుతున్నాడు. రోజు మాదిరిగానే బైక్ పై తడకమళ్ల వచ్చి రైస్ మిల్లు పనులు చూసుకొని బైకు పై మొల్కపట్నం బయల్దేరాడు. తడకమళ్ల శివారులో సబ్‌స్టేషన్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ జగన్‌ను ఢీకొట్టింది. దాంతో తలకుతీవ్ర గాయాలైన అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రాంతీయ దవాఖానకు తలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు

తిప్పర్తి, డిసెంబర్ 22 : ఆడపిల్లలపై వివక్ష చూపొద్దని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత సూచించారు. బేటీ పడావో బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్ష లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం టి.అరుణ శ్రీ, అంగన్‌వాడీ టీచర్లు జానమ్మ, మమత పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నకిరేకల్, డిసెంబర్ 22 : క్రిస్మస్‌ను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో లైఫ్ హిస్టరీ ఆఫ్ జీసస్ పై పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రముఖ వైద్యుడు డాక్టర్ వీరబ్రహ్మం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నెమరగొమ్ముల సూర్యచంద్రరావు, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్‌లు బొల్లం శోభాకృష్ణమూర్తి, రామ్మోహన్‌రావు, చర్చి ఫాదర్ జోసఫ్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిషా, సిస్టర్ జనని పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
800 Sq.Yds (120x60 feet) East facing 30 feet Road, prime location, Near Nalgonda public school, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు కలదు. సంప్ర॥6303025110, 9888808442.
NLG-310842

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

కావలెను
ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ప్లేవర్ చాక్లెట్ కంపెనీలో పనిచేయుటకు కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, దేవరకొండ, భువనగిరి, ఆలేరు, మిర్యాలగూడ, సూర్యాపేట, నాగార్జునసాగర్, నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గంలో సేల్స్ బాయ్స్ కావలెను. నెలకు జీతం 30000/- సంప్ర॥ సెల్:9848812681.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ వామపక్షాల నిరసన

నల్లగొండలో నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నేతలు

చిట్యాల: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

రామగిరి, డిసెంబర్ 22 : లోక్‌సభ, రాజ్యసభలో 146మంది ఎంపీల సస్పెండ్‌ను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ సుభాష్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నెల్లికంటి సత్యం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరి సాగర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు.వామపక్ష పార్టీల నేతలు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున , ప్రభావతి, లక్ష్మీనారాయణ, లొడంగి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల : చిట్యాలలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. సుధాకర్‌రెడ్డి, శ్రీను, లక్ష్మీనారాయణ, కుమారస్వామి పాల్గొన్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ఎంపీలను సస్పెండ్ చేయడం బాధకరమన్నారు. గోవర్ధన్ రెడ్డి, శంకరాచారి పాల్గొన్నారు.

ఎంసీపీఐయూ నిరసన

మిర్యాలగూడ: పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెండ్ చేయడంపై శుక్రవారం ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో పట్టణంలోని వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో పొగ బాంబు ఘటనపై చర్చ జరపాలని, దేశ భద్రతను కాపాడాలని నిలదీసిన ఎంపీల గొంతు నొక్కేందుకు సస్పెండ్ చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, కాశి, భరత్, వీరన్న, జ్యోతి, లచ్చయ్య, సందీప్, సాలమ్మ, యాదమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి : గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, డిసెంబర్ 22: రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రజా పరిపాలనపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం గురించి ఆలోచించాలని అన్నారు. మల్లోజు నాగార్జునచారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

అన్న కోటోత్సవం అలంకరణలో వేంకటేశ్వస్వామి, దర్శనం చేసుకుంటున్న భక్తులు

వేంకటేశ్వరుడికి అన్నకోటోత్సవం

రామగిరి, డిసెంబర్ 22: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నల్లగొండలోని వీటీకాలనీలోని శ్రీదేవి, భూదేవి సహితం వేంకటేశ్వర